తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శనివారం-18- అక్టోబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 141 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# పేదలకు మెరుగైన విద్య

- పేదలకు మెరుగైన విద్య
- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- దాతలు, పూర్వ విద్యార్థుల సహకారం
- ఓఆర్ఆర్ పరిధిలో స్కూళ్ల ప్రాధాన్యం
- మౌలిక వసతుల కల్పన
- విదేశీ విద్యా విధానాల అనుసరణ
- విశ్వవిద్యాలయాలకు నిధుల కొరత
- సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి
- నర్సరీ స్కూళ్ల ఏర్పాటు
- విద్యార్థులకు ఆహార పథకం
- ఉన్నత విద్య సంస్కరణలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో పేదలకు మెరుగైన విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు వీలుగా సరికొత్త మార్గాలను అన్వేషించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపడాలని.. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వాటిని తీర్చిదిద్దాలని సూచించారు.

ఇందులో భాగంగా స్కూళ్ల అభివృద్ధికి నిధులిచ్చే దాతలు, పూర్వ విద్యార్థుల తోడ్పాటు తీసుకోవాలని కోరారు. మౌలిక వసతుల కల్పనలో ఇది సరైన మార్గమని పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విద్యాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు తొలి దశలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

ఆయా స్కూళ్లలో ఆట స్థలాలు, అవసరమైనన్ని తరగతి గదులతోపాటు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. స్థలం సమస్య వల్ల సౌకర్యాలలేమి ఎదుర్కొంటున్న పాఠశాలలను దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలాల్లోకి తరలించాలని ఆదేశించారు. విదేశాల్లో విద్యా వ్యవస్థల పరిశీలనకు టీచర్లను పంపే ప్రక్రియను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇతర దేశాల్లోని మెరుగైన విధానాలను అనుసరించాలని సూచించారు.

మిగతా 2లో



# హైదరాబాద్‌లో సీతక్క మీడియా సమావేశం

- హరీష్ రావుపై తీవ్ర విమర్శలు, తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం
- క్యాబినెట్‌లో రాద్ధాంతం జరగలేదు: సీతక్క స్ట్రాంగ్ కౌంటర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ మహిళా, బాలల సంక్షేమ మంత్రి సీతక్క, హైదరాబాద్ క్వార్టర్స్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. క్యాబినెట్ సమావేశంలో రాద్ధాంతం జరిగిందని హరీష్ చేసిన ఆరోపణలను ఖండిస్తూ, తన తల్లి తండ్రుల సాక్షిగా ప్రమాణం చేసి ఛాలెంజ్ చేశారు. ''నా తల్లి తండ్రులపై ప్రమాణం చేసి చెప్తున్నా, నన్ను కన్న సమ్మయ్య సమ్మక్క సాక్షిగా చెప్తున్నా, నిన్న క్యాబినెట్‌లో ఎలాంటి రాద్ధాంతం జరగలేదు'' అని సీతక్క స్పష్టం చేశారు. క్యాబినెట్ ఎజెండా, ప్రజల సమస్యలు తప్ప ఇంకేమీ చర్చ జరగలేదని, జరగని విషయాలను జరిగిందని మాట్లాడి హరీష్ దిగజారిపోయారని ఆమె మండిపడ్డారు. హరీష్ రావు నీచమైన స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారని, నిన్న ఇండివిజువల్‌గా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడినపుడు కూడా ఇతర మంత్రుల మీద చర్చ చేయలేదని సీతక్క తెలిపారు.

మిగతా 2లో



# సీతక్క ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు రూ. 156 కోట్లు విడుదల

- బిల్లుల సమర్పణకు ఆదేశాలు
- పోషకాహార పథకం కోసం ఆర్థిక శాఖ నిధుల విడుదల

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల కోసం పోషకాహార పథకం కింద సరఫరా చేసిన వస్తువుల బిల్లుల కోసం రూ. 156 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. మహిళా, బాలల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఈ నిధులు జిల్లాల వారీగా వస్తువులు, కూరగాయలు, గ్యాస్ సరఫరా, ఇంటి అద్దెల వంటి ఖర్చుల కోసం కేటాయించబడ్డాయి. ఈ నిధుల విడుదల అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి, మహిళలు, బాలల సంక్షేమాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ చర్య సీతక్క నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తుంది.

**బిల్లుల సమర్పణకు రెండు రోజుల గడువు**

మహిళా, బాలల సంక్షేమ శాఖ డైరెక్టరేట్, ఈ నిధుల వినియోగం కోసం అన్ని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

మిగతా 2లో

# హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఆక్రమణల పర్వం

- కుల్సుంపూరలో హైడ్రా విజయం
- కుల్సుంపూరలో హైడ్రా ఆక్రమణలు తొలగించి 1.30 ఎకరాల భూమి స్వాధీనం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్ మహానగరంలోని గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని ఆసిఫ్‌నగర్ మండలం, కుల్సుంపూర్ విలేజ్‌లోని సర్వే నంబరు 50లో ఆక్రమణలను హైదరాబాద్ డిసాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు శుక్రవారం తొలగించారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ భూమి విలువ రూ. 110 కోట్లకు పైగా ఉందని హైడ్రా అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో దట్టంగా జనాభా ఉన్నప్పటికీ, గజం స్థలం కూడా దొరకని పరిస్థితుల్లో ఈ భూమి ఆక్రమణల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగిపోయాయి. హైదరాబాద్ కలెక్టర్ మరియు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ డ్రైవ్ చేపట్టబడిరది. రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు ఈ భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు.

మిగతా 2లో





# కాంగ్రెస్ సీపీఎం మద్దతు కోరిక, 20న నిర్ణయం

**కాంగ్రెస్ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో సమావేశం**

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో, అధికార కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో సమావేశమై, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో స్థానిక సంస్థల్లో %లకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో కలిసి రావాలని మహేశ్ గౌడ్ సూచించారు. సీపీఎం నాయకుడు జాన్ వెస్లీ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించారు. మద్దతుపై తుది నిర్ణయాన్ని ఈ నెల 20న జరిగే సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశంలో తీసుకుని అధికారికంగా ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో రాజకీయ సమీకరణాలను మరింత ఆసక్తికరంగా మార్చింది.

మిగతా 2లో

# కాంగ్రెస్‌లో మంత్రి పదవుల వివాదం

## రాజగోపాల్ రెడ్డి సంచలన ఆరోపణలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి పదవుల వ్యవహారం మరోసారి కలకలం రేపింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు మంత్రి పదవి దక్కకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ''ఆస్తులు అమ్ముకుని పార్టీని బతికించాను, ఇదేనా బహుమానం?'' అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీ తనను దారుణంగా మోసం చేసిందని, మంత్రి పదవి ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి మాట తప్పారని రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్‌లోని కొందరు నాయకులే తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు.



పార్టీ కోసం ఎంతో త్యాగం చేసిన తనకు అన్యాయం జరిగిందని, ఈ అసంతృప్తి తీవ్రంగా పెరిగి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రాజగోపాల్ రెడ్డి 2023లో నుంచి కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చినప్పుడు మంత్రి పదవి హామీ ఇచ్చారని, మరోసారి క్యాబినెట్ విస్తరణలో (జూన్ 2025) మళ్లీ మాట తప్పారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటన కాంగ్రెస్‌లో అంతర్గత ఉద్రిక్తతలను బహిర్గతం చేస్తోంది.

ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి పెద్దపీట, కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం రాజగోపాల్ రెడ్డి తన మాట్లాడిన సమా

మిగతా 2లో

# ఏం సాధించారని విజయోత్సవాలు

- హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై సూటిగా ప్రశ్నలు
- కాంగ్రెస్ 23 నెలల పాలనపై హరీష్ రావు ఆరోపణలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం 23 నెలల పాలనలో ఏం సాధించిందని, ఆస్తులు, హామీలు, సంక్షేమ పథకాలపై మోసాలు చేసి విజయోత్సవాలు జరుపుతున్నారని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీష్ రావు, ''ఏం సాధించామని కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలకు సిద్ధమవుతుంది?'' అని సూటిగా ప్రశ్నించారు. నాయన తుపాకులు పెట్టి వసూళ్లు చేసినందుకా, కమిషన్ల కోసం క్యాబినెట్‌లో గల్లాలు పట్టుకుని కొట్టుకున్నందుకా, మంత్రుల మధ్య తగాదాలు జరుగుతున్నందుకా విజయోత్సవాలు జరుపుతారా అని నిలదీశారు.

మిగతా 2లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పేదలకు మెరుగైన విద్య

(మొదటి పేజీ తరువాయి)

విద్యాశాఖలో తీసుకొస్తున్న సంస్కరణలు, జరుగుతున్న కృషిని అధికారులు సీఎంకు వివరించారు. అయితే నిధుల కొరత అభివృద్ధికి ఆటంకంగా మారుతోందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాలకు బడ్జెట్‌లో రూ. 500 కోట్లు కేటాయించినప్పటికీ ఇంతవరకు నిధులు మంజూరు కాలేదని.. ముఖ్యంగా చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీకి రూ. 100 కోట్ల చొప్పున, మిగతా వర్సిటీలకు రూ. 35 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయింపులు చేసినా ఇప్పటికీ నిధులివ్వలేదని పేర్కొన్నారు.
దీనివల్ల వర్సిటీల్లో కొత్త కార్యక్రమాలు చేపట్టే అవకాశం లేకుండా పోతోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం.. ప్రస్తుతానికి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటున్నందున కార్పొరేట్ సంస్థల ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద స్కూళ్లు, ఇతర విద్యా సంస్థలను అభివృద్ధి చేసుకోవాలని సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇందుకు తగ్గట్లుగా ప్రణాళికలు రూపొందించాలని ఆయన పేర్కొన్నట్లు అధికార వర్గాల సమాచారం.

**నర్సరీ స్కూళ్లపై దృష్టి**

నర్సరీ స్కూళ్ల ఏర్పాటుపై సీఎం సమీక్షిస్తూ వాటి ఏర్పాటు, ప్రజల్లో అవగాహన గురించి అధికారులను వివరాలు అడిగారు. నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు కొత్త స్కూళ్లను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు



సరికొత్త రీతిలో బోధన జరిగేలా చూడాలన్నారు. ప్రైవేటు స్కూళ్లకు వెళ్ళకుండా పేద విద్యార్థులను ఆకర్షించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ అందించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.
వచ్చే విద్యా సంవత్సరం ఇది అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన, పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.
కాగా, ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ఉన్నత విద్యలో తీసుకొస్తున్న సంస్కరణలపై రూపొందించిన పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు.



# హైదరాబాద్‌లో సీతక్క మీడియా సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

ఈ మీడియా సమావేశం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.
తెలంగాణలో గన్ కల్చర్ బీఆర్ఎస్ తెచ్చింది: సీతక్క ఆరోపణలు
సీతక్క తన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణలో గన్ కల్చర్ తెచ్చింది పార్టీయేనని, ఇబ్రహీం పట్నంలో రియల్ ఎస్టేట్ గొడవల్లో తుపాకి కాల్పులతో ఇద్దరు మరణించారని, హరీష్ రావు సొంత నియోజకవర్గం సిద్దిపేటలో సబ్ రిజిస్టార్ కార్యాలయంలో తుపాకి కాల్పులతో 42 లక్షలు దోచుకున్నారని ఆరోపించారు. "ప్రభుత్వంలోనే రోడ్లపై అడ్వకేట్లను చంపింది బీఆర్ఎస్ " అని, దండుపాళ్యం దండుకున్న పాళ్యం బీఆర్ఎస్ పార్టీయేనని సీతక్క మండిపడ్డారు. కేసీఆర్ ఫాం హౌస్‌కు పరిమితమైతే, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన అందిస్తున్నారని ప్రశంసించారు. కేసీఆర్ ప్రభుత్వంలో తూ తూ మంత్రంగా క్యాబినెట్ సమావేశాలు జరిగేవని, కేసీఆర్ బయటకు రాకపోయేవారని విమర్శించారు. అబద్ధానికి ఆరడుగుల సాక్ష్యం హరీష్ రావు అని సీతక్క ఎద్దేవా చేశారు.

**కవిత ఆరోపణలపై సమాధానం చెప్పాలి: సీతక్క హరీష్ రావును ఛాలెంజ్**

సీతక్క తన మీడియా సమావేశంలో హరీష్ రావును క్యాబినెట్ రాద్ధాంతం జరిగిందని నిరూపించాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ బిడ్డ కవిత హరీష్ రావుపై చేసిన అవినీతి ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "కవిత ఆరోపణలపై హరీష్ సమాధానం చెప్పాలి" అని సీతక్క స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అవినీతికి కూలిన కాళేశ్వరం సజీవ సాక్ష్యమని, అవినీతి గురించి మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. ఈ సమావేశం తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది.

# సీతక్క ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు రూ. 156 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చులకు సంబంధించిన అన్ని బిల్లులను రాబోయే రెండు రోజుల్లో ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, బిల్లుల సమర్పణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని నొక్కి చెప్పాయి. సీతక్క ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నారని శాఖ అధికారులు తెలిపారు.

**రాజకీయ, సామాజిక ప్రభావం**

ఈ నిధుల విడుదల సీతక్క నాయకత్వంలో మహిళా, బాలల సంక్షేమ శాఖ పనితీరును మరింత బలోపేతం చేస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ చర్య రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, మహిళలు, బాలల పోషణ, ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ఈ నిర్ణయం సోషల్ మీడియాలో సానుకూల చర్చను రేకెత్తించింది, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు ఇస్తున్న ప్రాధాన్యతను హైలైట్ చేస్తోంది.






# హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఆక్రమణల పర్వం

(మొదటి పేజీ తరువాయి)

స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినందున హైడ్రా ఈ చర్యలు తీసుకుందని అధికారులు వివరించారు.

**అశోక్ సింగ్ ఆక్రమణలు: షెడ్లు వేసి విగ్రహ తయారీదారులకు అద్దె**

ఈ భూమిని ఆక్రమించిన ముఖ్య వ్యక్తి అశోక్ సింగ్. ఆయన తన భూమిగా పేర్కొంటూ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించి, ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ, ఆక్రమణలు కొనసాగించారు. అశోక్ సింగ్ ప్రభుత్వ భూమిపై షెడ్లు నిర్మించి, వాటిని విగ్రహ తయారీదారులకు అద్దెకు ఇచ్చి ఆదాయం పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలు తొలగించినప్పటికీ, స్థలాన్ని ఖాళీ చేయకుండా అద్దెలు అనుభవించారు. ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడినట్లు కూడా ఫిర్యాదులు ఉన్నాయి. లంగర్‌హౌస్, మంగళహాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో అశోక్ సింగ్‌పై భూకబ్జాదారుడుగా, రౌడీషీటర్‌గా మొత్తం 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో హైడ్రా అధికారులు బలవంతంగా ఆక్రమణలు తొలగించి, భూమిని ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకున్నారు.
ఈ చర్యలు నగరంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఆక్రమణలపై హైడ్రా చర్యలకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయి.
ప్రజావసరాల కోసం భూమి వినియోగం: డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ ప్రతిపాదనలు
ప్రభుత్వం ఈ స్వాధీనమైన 1.30 ఎకరాల భూమిని ప్రజావసరాల కోసం వినియోగించాలని భావిస్తోంది. ముఖ్యంగా, కుల్సుంపూర ప్రాంతంలో గజం స్థలం లేకపోవడంతో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించడానికి ఈ భూమి ఉపయోగకరమని అధికారులు తెలిపారు.
ఈ ప్రాంతంలో ఇప్పటికే ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించినట్లుగా, ఈ భూమికి ఆనుకుని ఉన్న ప్రాంతంలో మరిన్ని ఇళ్లు నిర్మించే ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ చర్యల ద్వారా ప్రభుత్వ ఆస్తులను కాపాడుకుంటూ, పేదలకు నివాస సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. హైడ్రా ఈ ఆపరేషన్‌లో ఎక్స్కవేటర్లు, పోలీసు మద్దతుతో పని చేపట్టి, శాంతియుతంగా పూర్తి చేసింది. ఈ విజయం నగరంలోని ఇతర ఆక్రమణలపై కూడా చర్యలు తీసుకునేలా ప్రోత్సాహిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

**హైడ్రా చర్యలు: రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్ర పరిశీలన**

హైడ్రా అధికారులు రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి కుల్సుంపూరలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. స్థానికుల ఫిర్యాదులు, ప్రజావాణి పిటిషన్లు ఆధారంగా ఈ భూమి ప్రభుత్వ ఆస్తిగా ధృవీకరించుకున్నారు. హైదరాబాద్ కలెక్టర్ హైడ్రాను ఈ భూమిని కాపాడాలని స్పష్టంగా కోరారు. ఈ ఆపరేషన్ శుక్రవారం జరగడంతో, వీకెండ్‌కు ముందే ప్రభుత్వం తన ఆస్తులను రక్షించుకున్నట్లు తెలిసింది. హైడ్రా ఈ మూడు నెలల్లో 43.94 ఎకరాలకు పైగా భూములను ఆక్రమణాల నుంచి తిరిగి స్వాధీనం చేసుకుందని, ఈ కుల్సుంపూర ఆపరేషన్ ఆ సందర్భంగా మరో మైలురాయిగా నిలిచింది. ప్రభుత్వం ఈ భూములను ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించడం ద్వారా, నగర అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సీపీఎం మద్దతు కోరిక, 20న నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్ అంశంపై సీపీఎం సూచనలు
ఈ సమావేశంలో రిజర్వేషన్ అంశంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సూచనకు మహేశ్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైనవిగా మారుతున్నాయి, ముఖ్యంగా అధికార పార్టీ మిత్రపక్షాల మద్దతు కోరుకునే ప్రయత్నాలు వేగం పట్టాయి. నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న మధ్య, కాం



గ్రెస్‌సీపీఎం మధ్య ఈ సమావేశం ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపవచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సీపీఎం 20న తీసుకునే నిర్ణయం ఎన్నికల బరిలో కొత్త మలుపు తిరగొచ్చని అభిప్రాయం.

## విజయ్ పార్టీకి ఈసీ గుర్తింపు లేదని మద్రాసు హైకోర్టుకు స్పష్టం

తమిళనాడు నటుడు విజయ్ స్థాపించిన రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కజగం' కు అధికారిక గుర్తింపు లేదని భారత ఎన్నికల కమిషన్ (ఈసీ) స్పష్టం చేసింది. కరూర్ ర్యాలీ తొక్కిసలాట కేసు విచారణ సందర్భంగా మద్రాసు హైకోర్టులో ఈ విషయాన్ని ఈసీ తరపు న్యాయవాది నిరంజన్ రాజగోపాల్ వెల్లడిచారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఒక పార్టీ రాష్ట్రస్థాయి గుర్తింపు పొందాలంటే పోలైన చెల్లుబాటు ఓట్లలో కనీసం ఆరు శాతం ఓట్లు సాధించాలి. అదనంగా ఆ పార్టీ అసెంబ్లీలో రెండు సీట్లు లేదా లోక్‌సభలో ఒక సీటు గెలుచుకోవాలి. కానీ టీవీకే ఈ ప్రమాణాలను ఇంకా పూర్తి చేయలేదని కోర్టుకు తెలియజేశారు. దీంతో ప్రస్తుతం ఈ పార్టీకి కేవలం రిజిస్ట్రేషన్ మాత్రమే ఉందని, అధికారిక గుర్తింపు మాత్రం లేదని స్పష్టంచేశారు. ఇక సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ నిర్వహించిన భారీ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది మరణించిన ఘటన పెద్ద కలకలం సృష్టించింది. ఈ ఘటనపై మధురై బెంచ్ న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, టీవీకే పార్టీ గుర్తింపును రద్దు చేయాలని, విజయ్‌పై అదనపు అభియోగాలు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, జస్టిస్ జీ. అరుల్ మురుగన్‌ల ధర్మాసనం విచారణ జరపగా, ఈసీ తరపు న్యాయవాది టీవీకేకు ఎలాంటి అధికారిక పార్టీ గుర్తింపు లేదనే వివరాలు సమర్పించారు. ఈ వ్యాఖ్యలతో టీవీకే రాజకీయ ప్రయాణంపై మరోసారి చర్చ మొదలైంది

# కాంగ్రెస్‌లో మంత్రి పదవుల వివాదం

(మొదటి పేజీ తరువాయి)

వేశంలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు. "పార్టీ కోసం కష్టపడిన నన్ను మాత్రం పక్కన పెట్టారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజగోపాల్ రెడ్డి మునుగోడు బైఎలక్షన్ (2022) లో %దీజీూ% నుంచి పోటీ చేసి ఓడిపోయారు, 2023లో కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవి ఆశలు భ్రష్టుపోవడంతో ఆయన అసంతృప్తి పెరిగింది. ఈ విషయం పై ఏపీసీసీ ప్రతినిధి మీనాక్షి నటరాజన్, మంత్రి వివేక్ వెంకటస్వామి ఆయన ఫామ్‌హౌస్‌కు వెళ్లి మంతలించారు, కానీ రాజగోపాల్ రెడ్డి ఇంకా శాంతపడలేదు. ఈ వివాదం కాంగ్రెస్‌లో అంతర్గత ఘర్షణలను పెంచుతోంది.
పార్టీలో అసంతృప్తి పెరుగుదల: రాజకీయ పరిణామాలు
రాజగోపాల్ రెడ్డి ఆవేదన తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి పదవుల వివాదాన్ని మరింత ఉధృతం చేసింది. ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (భోంగిర్ ) కూడా పార్టీలో ప్రభావవంతమైన నాయకుడు కావడంతో, ఈ ఘటన కుటుంబ రాజకీయాల్లో కూడా ప్రభావం చూపవచ్చు. రాజగోపాల్ రెడ్డి గతంలో కాంగ్రెస్‌లో ఉండి, 2022లో చేరి మునుగోడు బైఎలక్షన్‌లో ఓడిపోయారు, తర్వాత 2023లో కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చి గెలిచారు. మంత్రి పదవి ఆశలు భ్రష్టుపోవడంతో ఆయన "పార్టీలో డెమోక్రటిక్ ప్రక్రియలు పాటించాలి" అని సీఎం రేవంత్ రెడ్డి '10 సంవత్సరాల సీఎం' మాటలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అసంతృప్తి కాంగ్రెస్‌లో మరిన్ని ఘర్షణలకు దారితీయ



వచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నాయకుడువేణుగోపాల్ ఆయనతో మాట్లాడి మంతలించే ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఏం సాధించారని విజయోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు, ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కిందని, అవ్వాతాతలకు పెన్షన్ ఇవ్వకుండా మోసం చేసిందని, మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తారేమో అని ఎదురుచూస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఇవ్వకుండా, రుణమాఫీ చేయకుండా, గురుకులాల్లో పిల్లలు పిట్టల్లా రాలుతున్నందుకు, నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వకుండా విజయోత్సవాలు జరుపుతారా అని హరీష్ రావు తీవ్రంగా నిలదీశారు. ఈ విమర్శలు కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి పెంచాయి.
పెట్టుబడిదారులు, పారిశ్రామికులకు బీఆర్ఎస్ అండ: హరీష్ హామీ
హరీష్ రావు తన మీడియా సమావేశంలో పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, సినిమా పెద్దలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పేదలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం మిమ్మల్ని ఇబ్బంది పెడితే మా దృష్టికి తీసుకురండి, మేము కాపాడుతామని, తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని తెలిపారు. డీజీపీ శివధర్ రెడ్డి కాకీ బుక్‌లో మంత్రులకు రూల్స్ వేరేలా ఉన్నాయా అని, టెండర్లు వేయొద్దని మంత్రులు బెదిరిస్తుంటే, ముఖ్యమంత్రి సన్నిహితులు తుపాకులు పట్టుకుని తిరుగుతుంటే వారిపై కేసులు లేవని, ఒక ట్వీట్ రీట్వీట్ చేస్తే కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని హరీష్‌రావు ఆరోపించారు. ఈ మాటలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలుగా మారాయి.

**రాజకీయ చర్చకు దారితీసిన హరీష్ విమర్శలు**

హరీష్‌రావి విమర్శలు తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్‌బీఆర్ఎస్ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచాయి. బీఆర్ఎస్ పార్టీ ఈ విజయోత్సవాలను "మోసాలు"గా పిలిచి, ప్రజలను మరింత గందరగోళం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ఈ




విమర్శలను తిరస్కరిస్తూ, "23 నెలల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశాం" అని స్పందించారు. హరీష్ రావి మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయి, బీఆర్ఎస్ అనుకూలవర్గాలు షేర్ చేస్తున్నాయి. ఈ వివాదం రాష్ట్రంలో రాజకీయ చర్చకు దారితీసింది.

# శ్రీ చైతన్య కరికులం పాఠశాలలో దీపావళి వేడుకలు ఘనంగా..!





**సత్తుపల్లి, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** స్థానిక సత్తుపల్లి విద్యాలయం, శ్రీ చైతన్య కరికులం పాఠశాలలో దీపావళి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ మొత్తం రంగవల్లులు, దీపాలతో నిండిపోగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఆర్. నాగరాజు మాట్లాడుతూ, దీపావళి చెడుపై మంచి గెలిచిన సంకేతం. ఈ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక. పిల్లలు దీపావళి సారాన్ని తెలుసుకుని, పర్యావరణాన్ని కాపాడుతూ పటాకులు పేల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. రసాయనాల వాడకాన్ని తగ్గించి పచ్చదనంతో పండుగ జరుపుకోవాలి అని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, డీన్, ఇన్‌చార్జ్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులతో కలసి దీపాల కాంతుల్లో ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.

---



## న్యూ హిల్ పాఠశాల ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

**కుషాయిగూడ, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ సాయి నగర్ కాలనీ లో న్యూ హిల్ ఇంటిగ్రల్ పాఠశాల ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. విద్యా రంగంలో కొత్త దిశను సృష్టించే ప్రయత్నంగా ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల భవనాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దానపాల్ రెడ్డి, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.నిర్వాహకులు మాట్లాడుతూ— “విద్యార్థుల్లో విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతా భావం పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం. ఆధునిక బోధనా పద్ధతులు, విస్తృత తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యతతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల దోహదపడుతుంది” అన్నారు.

---



## సాక్షి ఎడిటర్‌పై అక్రమ కేసులు గర్హనీయం

**జర్నలిస్టుల నిరసనకు సంఘీభావం**

**సత్తుపల్లి, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** పత్రికా స్వేచ్ఛను అణచి వేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు పనిచేయడం తీవ్రంగా ఖండనీయమని జర్నలిస్టులు పేర్కొన్నారు. సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరుసగా అక్రమ కేసులు నమోదు చేయడం గర్హనీయం అని సత్తుపల్లిలో జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే-టీజేఎఫ్ ప్రతినిధి తోట కిరణ్, టీయూడబ్ల్యూజేఎఫ్ చినేని బాలకృష్ణ, టీయూడబ్ల్యూజే-ఐజేయూ ప్రతినిధి తడికమళ్ల దేవా మాట్లాడుతూ, జర్నలిస్టులపై దమనకాండ ప్రభుత్వం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని అన్నారు. పత్రికా స్వేచ్ఛ రక్షణ కోసం జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు దండు ఆదినారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి సర్వేశ్వరరావు, మాస్ లైన్ బాధ్యులు అమర్లపూడి శరత్, మసీదు కమిటీ కార్యదర్శి ఎండీ కమల్ పాషా, మాల మహానాడు అధ్యక్షుడు పిల్లి మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్ నాయకుడు శ్రీనివాసరావు, లయన్స్ అధ్యక్షుడు రవి, వడ్డెర సంఘం నాయకుడు జమలయ్య, లంబాడి హక్కుల సంఘం ప్రతినిధి నందు నాయక్ తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ నిరసనలో జర్నలిస్టులు ఎండీ షైబుద్దీన్, భీమిశెట్టి రఘురామారావు, ఎస్కే ఖాదర్ బాబా, బి.వి. రామారావు, జిడిమళ్ల శ్రీనివాసరావు, కొవ్వూరు సాంబశివరావు, బొర్రా కోటేశ్వరరావు, గోపరాజు గోపి, నర్రా అరుణ్, రావిశెట్టి లక్ష్మణరావు, శ్రీకాంత్, ఐ. శ్రీనివాసరావు, సతీష్, ఎస్కే మీరా, బాజీ, సురేష్, మహా శ్రీనివాస్, తడికమళ్ల అప్పారావు, గురవయ్య, కొత్తపల్లి సుధాకర్, చీపు గంగాధర్, వబిలిశెట్టి రామారావు, కాకర్ల జగన్, ఎస్కే మునీర్, బల్లెం చిరంజీవి, లింగగిరి రామకృష్ణ, జంగం కిరణ్, అశోక్, ఎండీ మేరాజ్, బాలకృష్ణ (టీయూడబ్ల్యూజేఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

---



## వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

**తెలంగాణ రైతు సంఘం డిమాండ్**

**దమ్మపేట, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రైతు సంఘం (ఏ.ఐ.కే.ఎస్) దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రైతులు ధర్నా నిర్వహించారు. మండలంలో వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధరకు రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రైతులు తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని, గతంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలు తక్షణం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్ భగవాన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డా లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు, రైతు నాయకులు రావుల శోభన్ బాబు, కొలిక్కి పోగు శ్రీనివాసరావు, చెన్నుబోయిన బ్రహ్మయ్య, తంగెళ్ళమూడి రమేష్, కొప్పుల శ్రీనివాసరావు, తంగెళ్ళమూడి నాగు, రామారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

---

## కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాటం

**అక్టోబర్ 25, 26న మేడ్చల్ జిల్లా సీఐటీయూ మహాసభలు**



**ఏ.ఎస్.రావు నగర్, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** కార్మిక వర్గ సమస్యలను చర్చించి, ఉద్యమ కార్యక్రమాలకు దిశానిర్దేశం చేయడానికి సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 4వ మహాసభలు అక్టోబర్ 25, 26 తేదీల్లో చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ హాల్‌లో జరగనున్నాయని జిల్లా అధ్యక్షుడు ఎ.అశోక్, కార్యదర్శి జె.చంద్రశేఖర్ తెలిపారు.శుక్రవారం కమలానగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ, అక్టోబర్ 25న డాక్టర్ ఏ.ఎస్.రావు నగర్ గ్రౌండ్ నుండి రౌండ్ బిల్డింగ్ వద్ద ఏపీఐఐసీ కాలనీ వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ జరపనున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరించే ప్రయత్నమని వారు ఆరోపించారు. ఈ కోడ్స్ అమల్లోకి వస్తే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ప్రైవేట్, నిర్మాణ రంగ కార్మికులు పని గంటలు, సామాజిక భద్రత, ట్రేడ్ యూనియన్ హక్కులు వంటి అనేక హక్కులను కోల్పోతారని పేర్కొన్నారు. లేబర్ చట్టాలను రద్దు చేసి యజమానులకే అనుకూలంగా మార్చడం జరుగుతోందని విమర్శించారు. దీని ఫలితంగా వేతనాలు తగ్గడం, ఉద్యోగ భద్రత లేకపోవడం, పెన్షన్ సౌకర్యం తగ్గిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్టు విధానం, నిరుద్యోగం వంటి అంశాలతో కార్మిక వర్గం తీవ్రంగా ఇబ్బందులు పడుతోందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని వారు విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ల కనీస వేతన జీ.ఓ లను సవరించక పోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవు తున్నారని తెలిపారు. కనీస వేతనం రూ.26,000గా నిర్దేశించాలని వారు డిమాండ్ చేశారు.ఈ మహాసభల్లో కనీస వేతనాలు, కాంట్రాక్ట్ కార్మికుల స్థిరీకరణ, సామాజిక భద్రత, పెన్షన్ హక్కులు, మహిళా కార్మికుల రక్షణ, అసంఘటిత రంగ కార్మికుల పరిరక్షణ వంటి అంశాలపై తీర్మానాలు ఆమోదించనున్నట్లు తెలిపారు. పరిశ్రమల్లో జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనేందుకు యూనియన్ స్థాయి అవగాహన, సంఘటిత పోరాటం అవసరమని వారు హైలైట్ చేశారు. వేలాది కార్మికులను సంఘటితం చేయడం ఈ మహాసభల ప్రధాన లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జి.శ్రీనివాసులు, కోశాధికారి ఉన్నికృష్ణ, ఉపాధ్యక్షులు పి.గణేష్, బి.వి.సత్యనారాయణ, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఘట్కేసర్ వద్ద అంతర్రాష్ట్ర మాదకద్రవ్య రాకెట్ భగ్నం

**రూ.1.15 కోట్ల హషీష్ నూనె స్వాధీనం**



**మల్కాజ్గిరి, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల రవాణాపై ఘట్కేసర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. మల్కాజిగిరి ప్రత్యేక ఆపరేషన్ల బృందం (ఎస్‌ఓటీ) మరియు ఘట్కేసర్ పోలీసుల సంయుక్త దాడిలో ఒక అంతర్రాష్ట్ర మాదక ద్రవ్య రవాణా రాకెట్‌ను బట్ట బయలు చేశారు.ఈ ఆపరేషన్‌లో పోలీసులు 5.1 కిలోల హషీష్ నూనెను స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ సుమారు రూ.1.15 కోట్లు. ఈ ఘటనలో 17 ఏళ్ల బాలుడు అదుపులోకి తీసుకోబడగా, ప్రధాన నిందితుడు ఒడిశాకు చెందిన దేబేంద్ర జోడియా అలియాస్ శ్రీను పరారీలో ఉన్నాడు.పోలీసుల వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆ బాలుడు రైతు కుటుంబానికి చెందినవాడు. చిన్న వయసులోనే చదువు మానేసి వ్యవసాయ పనులు చేస్తూ ఉండగా, ఒడిశాకు చెందిన దేబేంద్ర జోడియా తో పరిచయం ఏర్పడింది. సులభం గా డబ్బు సంపాదించాలనే ఉద్దేశం తో ఇద్దరూ కలిసి హషీష్ నూనెను హైదరాబాద్ ప్రాంతాలకు రవాణా చేయాలని నిర్ణయించారు.ఈ క్రమంలో ఆ బాలుడు రైలు మార్గంలో నూనెను తీసుకుని ఘట్కేసర్‌కు చేరుకున్నాడు. అనుమానాస్పదంగా కదులుతుండటంతో పోలీసులు తనిఖీ చేయగా, భారీ మోతాదులో హషీష్ నూనె బయటపడింది.ప్రధాన నిందితుడు దేబేంద్ర జోడియా కోసం పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు.హషీష్ నూనె వినియోగం మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరించారు. దీర్ఘకాల వాడకం వల్ల నాడీ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు.మాదకద్రవ్యాల సేకరణ, రవాణా, విక్రయం తీవ్రమైన నేరమని పోలీసులు స్పష్టం చేశారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో ఎవరైనా పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండి, మాదకద్రవ్య రహిత సమాజం కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్, ప్రత్యక్ష పర్యవేక్షణలో, పి.వి. పద్మజ, ఐపీఎస్, డిసిపి మల్కాజ్‌గిరి, ఎ. రమణ రెడ్డి డిసిపి, ఎస్‌ఓటిఐ మల్కాజ్‌గిరి &భువనగిరి, ఎన్. నర్సింహా రెడ్డి ఎడిసిపి ఎస్‌ఓటిఐ, సి. అంజయ్య ఎసిపి ఎస్‌ఓటిఐ, కింది ఇన్‌స్పెక్టర్ పి. చంద్ర శేఖర్ రెడ్డి, పి. వాసుదేవ్, ఎస్ఐపి మరియు ఎస్‌ఓటి, మల్కాజ్‌గిరి జోన్, ఎం. బాలస్వామి, ఇన్‌స్పెక్టర్ ఘట్కేసర్ బృందం దర్యాప్తు ప్రక్రియను నిర్వహించారు

---

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాల్సిందే

**సీపీఐ(ఎం) హసన్ పర్తి మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు.**




**హసన్ పర్తి,అక్టోబర్ 17(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా 52 శాతం కాగా రిజర్వేషన్ మాత్రం కేవలం 29 శాతం మాత్రమే ఉండడం తీవ్ర అన్యాయమని సీపీఐ(ఎం) హసన్ పర్తి మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కార్యదర్శి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో బీసీ హక్కులపై హామీలు ఇస్తూ అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరిస్తున్నాయని విమర్శించారు.సమాజంలో అత్యధికంగా ఉన్న బీసీ వర్గాలను పక్కన పెడితే అభివృద్ధి అసాధ్యమని పేర్కొన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాలలో సరైన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా మాత్రమే సామాజిక న్యాయం సాధ్యమని గుమ్మడిరాజుల రాములు స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే బీసీల జనాభా లెక్కలు విడుదల చేసి న్యాయమైన రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పార్టీ ఎల్లప్పుడూ వెనుకబడిన వర్గాల పక్షాన నిలుస్తుందని, బీసీ హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్,మంద సుచందర్,వేలు సుమన్, వేలు రజిత,గబ్బెడ సతీష్, నాంపల్లి మౌనిక,అజీమా, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# యాంటీ డ్రగ్స్ ఫోరమ్ కన్వీనర్‌గా మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి

**నాచారంలో జేఏసీ ఆధ్వర్యంలో కొత్త ఫోరమ్ ఆవిర్భావం**

**నాచారం, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** నాచారంలో జేఏసీల ఆధ్వర్యంలో మరో కొత్త సమాఖ్యగా "యాంటీ డ్రగ్స్ ఫోరమ్" ఆవిర్భవించింది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా రక్షించాలనే లక్ష్యంతో ఈ ఫోరమ్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతి నిధులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల ప్రతి నిధులు, సామాజిక సేవా సంస్థల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫోరమ్ కన్వీనర్‌గా మాజీ నేవీ సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డిని జేఏసీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దేశ సేవలో సుదీర్ఘ అనుభవం, క్రమ శిక్షణ, నాయకత్వ లక్షణాలతో సంతోష్ రెడ్డి సమాజ సేవలో ముందంజలో ఉంటారని పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించి, యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించడమే ఫోరమ్ ప్రధాన లక్ష్యమని కన్వీనర్ సంతోష్‌రెడ్డి తెలిపారు. నాచారం పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. యువతలో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, ఇంటలిజెన్స్ ఫోరమ్ కన్వీనర్ కనకమెడల రాంబాబు, ఆటో వ్యాన్ జేఏసీల కన్వీనర్ గడ్డం శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక జేఏసీ కన్వీనర్ బొడ్డు శివ, అద్వై ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి, ఎస్‌ఎస్ఎస్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాంపల్లిలో హనుమాన్ విగ్రహ ధ్వంసం దుండగులను వెంటనే శిక్షించాలి

**ఎంపీ ఈటెల రాజేందర్**

**నాగారం, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ ఘటనపై స్పందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, "దేవాలయాలపై దాడులు సామాజిక శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయి. బాధ్యులైన దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుదర్శన్ రెడ్డి, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, అధ్యక్షుడు నాగరాజు, నాయకులు సురేష్, కిషోర్, రామకపేట రవీందర్ రెడ్డి, కృష్ణచారి, మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి పాండే, సంతోషి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు, భక్తులు విగ్రహ ధ్వంసంపై నిరసన వ్యక్తం చేస్తూ దోషులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# వనపర్తి కళాకారులకు పుట్టినిల్లు

- కావ్య మాలిని లఘు చిత్ర కళాకారులకు ఘన సన్మానం
- పలుస శంకర్ గౌడ్, సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు

**వనపర్తి,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లాలో ప్రతిభావంతులైన కళాకారులకు గుర్తింపు ఇవ్వడం, వారి ప్రతిభను ప్రోత్సహించడం కోసం సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వనపర్తి కళాకారులతో రూపొందించిన "కావ్య మాలిని" లఘు చిత్రంలోని కళాకారులను శాలువలు, జ్ఞాపికలతో సత్కరించారు. సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో ప్రతిభావంతులైన కళాకారులు ఎంతో మంది ఉన్నారని, సినిమారంగంలో కూడా వారు చక్కగా రాణిస్తున్నారని తెలిపారు. అలాగే, సామాజిక అంశాలను ఆధారంగా తీసుకుని లఘు చిత్రాలను నిర్మించడం ద్వారా సామాజిక మాధ్యమాలలో మంచి గుర్తింపును పొందుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో "కావ్య మాలిని" లఘు చిత్రం ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నదని అన్నారు. ప్రభుత్వ పరంగా ఇలాంటి ప్రతిభావంతులైన వారికి అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే, వారు ఇంకా పెద్ద స్థాయికి ఎదగగలరని శంకర్ గౌడ్ తెలిపారు. లఘు చిత్ర నటీనటులు చెన్నపద్మ శంకరయ్య, కళ్యాణి, విజయ్
డైరెక్టర్: శ్రీమద్ బాలు, నిర్మాతలు: లక్ష్మణ్ నాయుడు, సంజు మున్నగు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు: కందూరు నారాయణ రెడ్డి, బైరోజు చంద్రశేఖర్, చెన్న సత్యనారాయణ, ఎం.ఎ.సత్తార్, దేశి రాములు యాదవ్, డా. నిరంజనయ్య, బండారు శ్రీనివాస్, ఉప్పరితిరుమలేశ్, రామకృష్ణారెడ్డి, రుకునందం అనంతప్ప, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 10 కంప్యూటర్లు.. భవిష్యత్తు వైపు సత్తుపల్లి పాదం

- టెక్నాలజీ యుగంలో ప్రతి విద్యార్థి ముందంజలో ఉండాలనే లక్ష్యంతో.
- ఎమ్మెల్యే మట్టా రాగమయి.



**సత్తుపల్లి, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రపంచాన్ని నడిపిస్తున్న కంప్యూటర్ టెక్నాలజీలో మన విద్యార్థులు కూడా రాణించాలనే సంకల్పంతో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మట్టా దయానంద్ విజయకుమార్ తో కలిసి శుక్రవారం కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు 10 కంప్యూటర్ సిస్టమ్స్ అందజేశారు. సత్తుపల్లి మున్సిపాలిటీ జనరల్ ఫండ్ సహాయంతో బాలికలకు 5, బాలురకు 5 కంప్యూటర్లు పంపిణీ చేశారు. ఆధునిక విద్యలో కంప్యూటర్ పరిజ్ఞానం కీలకమని, యువతకు టెక్నాలజీ నేర్పడం ద్వారా మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "మా కోసం ఇంత విలువైన సదుపాయం కల్పించినందుకు ధన్యవాదాలు" అంటూ విద్యార్థులు ఉత్సాహంగా స్పందించారు. కళాశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే రాగమయి చూపిన దృష్టికోణం ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, కళాశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, ఏఎంసీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపోకు ప్రగతి రథచక్ర అవార్డులు

**ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఘన సన్మానం.**



**సత్తుపల్లి, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్ర అవార్డులు ఖమ్మం ప్రాంత పరిధిలోని ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రదానం చేశారు. ఈ అవార్డులను కరీంనగర్ మండలి కార్యనిర్వాహక అధికారి సోలోమన్, ఖమ్మం ప్రాంతీయ అధికారి ఏ. సరిరాం చేతుల మీదుగా సత్తుపల్లి డిపోకు చెందిన ఉద్యోగులు స్వీకరించారు. సత్తుపల్లి డిపో నుండి కండక్టర్ జి. బాలరాజు, కండక్టర్ జి. విజయరాణి, టీమ్ డ్రైవర్ కె. ఉపేందర్, పిహెచ్‌బి డ్రైవర్ కె. ఎం. కృష్ణ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఖమ్మం బస్టాండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా సత్తుపల్లి డిపో నిర్వాహక అధికారి ఊటుకూరి సునీత మాట్లాడుతూ, డిపో ప్రతిష్ఠను రాష్ట్రస్థాయికి చేర్చేలా ప్రతి ఉద్యోగి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

# నేటి బీసీ బంద్‌ను జయప్రదం చేయండి

- బంద్ కు DBF సంపూర్ణ మద్దతు.
- డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్.



**హసన్‌పర్తి, అక్టోబర్ 17(తెలంగాణ ముచ్చట్లు):** బిసిలకు 42% రిజర్వేషన్లపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అక్టోబర్ 18వ తేదీన రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన బీసీ సంఘాలకు దళిత బహుజన ఫ్రంట్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బందుకు రాష్ట్రంలోని విద్యా సంస్థలు, వ్యాపార వర్గాలు,అన్ని వర్గాల ప్రజలు సహకరించి బందును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.బీసీల రాష్ట్ర బంద్ ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే బంద్ చేయాల్సి వస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదన్నారు.బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్లను కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీల ఉద్యమం వ్యక్తుల ప్రయోజనాల కోసం కాదని బీసీ వ్యవస్థకు మేలు జరిగే ఉద్యమం అని,
ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ శ్రేణులు కలిసి వచ్చి ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ ను చరిత్రలో కనివిని ఎరిగని రీతిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను తగ్గించాలని కుట్రలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పేలా బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు.
రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష,వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడికక్కడ బీసీలు జేఏసీలుగా ఏర్పడి బందును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, హసన్‌పర్తి పిఎసిఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,ప్రముఖ న్యాయవాది బచ్చలకూరి సారంగపాణి,డిబిఎఫ్ 65 డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్,జిల్లా నాయకులు చుంచు రాజు,ప్రశాంత్,బస్వారెడ్డి, శివకుమార్,కిరణ్,సుదన్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్లకు మహార్దశ

**రహదారుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం**
**వనపర్తికి రూ.80 కోట్లు మంజూరు**

**వనపర్తి,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల పునరుద్ధరణకు రూ.80 కోట్ల నిధులు మంజూరయ్యాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. ఈ నిధుల మంజూరులో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రోడ్లుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గురువారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రూ. 10వేల కోట్ల వ్యయంతో 6,000 కిలో మీటర్ల మేర రహదారుల పునరుద్ధరణకు ఆమోదం లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు రహదారులకు నిధులు కేటాయించబడ్డాయి. వనపర్తి నుంచి గోపాల్పేట, బుద్ధారం గండి వరకు రోడ్డు పునరుద్ధరణకు రూ.51 కోట్లు 54 లక్షల రూపాయలు, వనపర్తి నుంచి ఆత్మకూరు రోడ్డు (వనపర్తి టు రాజపేట) వరకు రూ.12 కోట్లు 82 లక్షలు, వనపర్తి నుంచి బుద్ధారం రోడ్డు (చిట్యాల మీదుగా) రూ.14 కోట్లు 68 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ ప్రాజెక్టులకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.



# బీసీ ల రిజర్వేషన్లు అడ్డుకున్నది బిజెపి ప్రభుత్వమే

**బీసీ బందులో పాల్గొందాం – బిజెపి వైఖరిని ఎండకడదాం**
**ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని, రెండు నాలుకల వైఖరి వహించే బిజెపి నేతల దురుద్దేశం రాష్ట్ర ప్రజలకే కాక దేశ ప్రజలందరికీ తెలిసిపోయిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై చర్చించేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిలపక్షంగా వెళ్లి ప్రధానమంత్రిని కలిసి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే కోరినా ఎటువంటి స్పందన రాలేదని ఎమ్మెల్యే తెలిపారు.ఈ నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై మంకుపట్టు వీడని కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా బిజెపికి వ్యతిరేకంగా జరుగనున్న బీసీ బంధు నిరసన కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విజ్ఞప్తి చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీకి పూర్తి చిత్తశుద్ధి ఉందని, సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే బీసీ రిజర్వేషన్ అంశంపై చర్చించి ఈ నెల 23న జరగనున్న క్యాబినెట్ సమావేశంలో తగిన నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.




# రైతులు సంఘటితంగా పాలకులను ప్రశ్నించాలి.!

**మాదినేని రమేష్**

**వేంసూరు, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు-):** రైతాంగ సమస్యలపై రైతులు సంఘటితంగా ముందుకు రావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ పిలుపునిచ్చారు.
శుక్రవారం శంభునిగూడెం గ్రామంలో జరిగిన రైతు సంఘం మండల మహాసభలో మాట్లాడుతూ, పల్లెల్లో పార్టీలకు అతీతంగా రైతు సంఘం కమిటీలు ఏర్పాటు చేయాలని, పామాయిల్ రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయకపోవడం, ఆఫ్‌టైప్ మొక్కల వల్ల రైతులు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణరెడ్డి, రావుల రాజబాబు, అర్వపల్లి గోపాలరావు, మోరంపూడి పాండురంగారావు, మల్లూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కి లంబాడ లైవ్ ఐక్యవేదిక మద్దతు

**హనుమకొండ,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** బీసీ జేఏసీ పిలుపు మేరకు నేడు జరుగనున్న రాష్ట్ర బంద్‌కి లంబాడ లైవ్ ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీలకు 42% రిజర్వేషన్ సాధించేందుకు జరిగే ప్రతి ఉద్యమంలో భాగస్వామ్యం అవుతామని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ తెలిపారు.
ఇప్పటివరకు బీసీ జేఏసీ ఇచ్చిన ప్రతి పిలుపునకు ముందువరుసలో ఉన్నామనీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తామనీ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాలు ఐకమత్యంగా ముందుకు సాగి రాజకీయ అధికారాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో అజ్మీర వెంకటేష్, భూక్య మోహన్ నాయక్, కరంతోట్ తిరుపతి పాల్గొన్నారు.



## మఠం ఎల్లయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్

**హన్మకొండ,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామంలో మఠం ఎల్లయ్య యాదవ్ దశదిన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జనగాం జిల్లా బీజేపీ అధ్యక్షుడు సౌడ రమేష్ హాజరై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.
చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ ఆహ్వానం మేరకు ధర్మసాగర్ మండల అధ్యక్షుడు భైరపాక కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నాయకులు శశిధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఐలోని అంజిరెడ్డి, నవీన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ఘనపూర్ మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, మామిళ్ల రాజు యాదవ్, అనిల్ యాదవ్, గంటె రవి యాదవ్, గంటె శంకర్ యాదవ్, నవీన్, దూసరి శివకృష్ణ, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ బందుకు టిపియూఎస్ సంపూర్ణ మద్దతు

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:** ఘనపూర్ స్టేషన్ డివిజన్ కేంద్రంలోని వైష్ణవి విద్యా జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) ముఖ్య నాయకుల సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర వేణు శుక్రవారం బీసీ జేఏసీ ప్రకటించిన (బీసీ బందుకు ) సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. దామెర వేణు మాట్లాడుతూ, బీసీలకు 42% రిజర్వేషన్ అందించడం అవసరం, స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అడ్డుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ చట్టపరంగా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపియూఎస్ జిల్లా నాయకులు కలకోట రమేష్, వేళ్ల సురేందర్, వ్యాసబట్టు గిరిధర్, బైరి అశోక్, ఎదునూరి రవీందర్, ఎలిమి మధు పాల్గొన్నారు.



## విద్యార్థినికి వైద్య చికిత్స కోసం ఎల్‌ఓసి అందించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 17, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనికి చెందిన ఇంటర్ విద్యార్థిని పి.శ్లోక ఐదేళ్లుగా ఎముకలకు వచ్చిన ట్యూమర్ కారణంగా ఇబ్బంది పడుతోంది. ఇప్పటికే ఎడమ చేయి తొలగించగా, వెన్నెముక సర్జరీ కూడా జరిగింది. ప్రస్తుతం ఊపిరితిత్తుల్లో కూడా ట్యూమర్ ఏర్పడింది. తండ్రి కూడా లేకపోవడంతో, చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలంటూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను శ్లోక కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. దీంతో ప్రభుత్వం ద్వారా రూ.1 ఒక లక్షరూపాయలకు మంత్రి తుమ్మల ఎల్‌ఓసి ఇప్పించారు కృత్రిమ చెయ్యి ఏర్పాటుతో పాటు పై చదువుల విషయంలో సాయం చేస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ప్రస్తుతం శ్లోక ఖమ్మంలోని సాహితి ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతోంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు మెరుగ్గా ఉండాలి

### హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరీష్





**హన్మకొండ,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పీచర సబ్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులు, సిబ్బందిని ఉద్దేశించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఫార్మసీ గదిని పరిశీలించి మందుల నిల్వలు, బీపీ, షుగర్, ఐరన్ పోలిక్ మాత్రల సరఫరా వివరాలను తెలుసుకున్నారు. ఓపీ, టెస్టులు, హాజరు రిజిస్టర్లను కూడా తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో పీచర సబ్ సెంటర్‌లో సిబ్బంది హాజరు లేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేసి, దీనిపై తక్షణ వివరణ ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మేఘన, తహసిల్దార్ కోమి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





**చిల్కానగర్ , అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ లో బొడ్రాయి వెనకాల గల్లీలో సుమారు 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కొత్త సీసీ రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణను కచ్చితంగా నిర్వహించాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలను పాటించేవిధంగా చర్యలు తీసుకోవాలని, కాలనీ వాసులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే, నాణ్యత ప్రమాణాల్లో ఎటువంటి జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ వినీల్ గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, అశోక్ చారి, ఎండి షఫీ, సుందర్, బాలకృష్ణ గౌడ్, అందలమ్మ, నరసింహ చారి, శ్యామ్, బంటి, బీరప్ప గడ్డ బాలు, బంటి గౌడ్, మరియు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో ఆధునిక ఆయిల్ ఫామ్ నర్సరీ







### రైతులతో ముఖాముఖి సమావేశంలో మంత్రి తుమ్మల

**అశ్వారావుపేట, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** భద్రాద్రి కొత్తగూడెం, అశ్వారావుపేట మండల పరిధిలో నారావారి గూడెంలో ఆధునిక పద్ధతిలో ఆయిల్ ఫామ్ నర్సరీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ సాగు అవకాశాలపై వివరణ ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, "జ్ఞానోడర్మా పామాయిల్ రైతులను తీవ్రంగా బాధిస్తోంది. దీన్ని సమూలంగా నిర్మూలించాలంటే విత్తన దశలోనే చర్యలు తీసుకోవాలి. మలేషియా, ఇండోనేషియా పద్ధతులను ఇక్కడ అనుసరిస్తున్నాం. పామాయిల్ అనుబంధ రంగాల ఆదాయం కూడా రైతులకు అందాలి. తెలంగాణ వాతావరణం పామాయిల్ సాగుకు అనుకూలంగా ఉంది," అన్నారు.అయినప్పటికీ, 45 లక్షల ఎకరాల పత్తి పంటలు వేసిన రైతులు నష్టపోయారని, మొక్కజొన్న రైతులు కూడా ఆశించిన లాభం పొందలేదని మంత్రి పేర్కొన్నారు. "భవిష్యత్తులో ఆయిల్ ఫెడ్ నర్సరీ నుండి నాణ్యమైన మొక్కలను రైతులకు అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తాము. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల పామాయిల్ సాగు అవకాశం ఉంది. కనీసం 10 లక్షల ఎకరాల సాగు నా లక్ష్యం," అన్నారు.మరియు, సిద్దిపేట ఫ్యాక్టరీ రాష్ట్రంలో పండించిన మొత్తం పామాయిల్‌ను క్రష్ చేయగల సామర్థ్యం కలిగి ఉందని, అవసరమైతే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. అశ్వారావుపేట హార్ట్ కల్చర్‌లో 250 ఎకరాల్లో అన్ని రకాల పంటలను సాగించడం, రైతులకు శాస్త్రీయ పద్ధతులు తెలియజేయడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. భవిష్యత్తులో హైబ్రీడ్, నాణ్యమైన పొట్టి విత్తనాలు నర్సరీ నుండి బయటకు రావాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. తుదిగా, పామాయిల్‌కి 25 వేల రూపాయల మద్దతు ధర కోసం డిమాండ్ చేస్తున్నాం. అంతరపంటలను కూడా సాగింపుచేయాలి. వ్యవస్థలను ప్రపంచ మార్పులకు అనుగుణంగా మార్చితేనే రైతులు లాభం పొందుతారు. తెలంగాణ రైతులు రాబోయే రోజుల్లో పామాయిల్ సాగులో అగ్రనేతలు అవుతారు అని అన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో దీపావళి సంబురాలు

### వెలుగుల పండుగ దీపావళిని ముందుగానే తీసుకొచ్చిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు







**ఖమ్మం బ్యూరో,అక్టోబర్ 17, తెలంగాణ ముచ్చట్లు;** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా దీపావళి సంబురాలను ఆనందోత్సవాలతో నిర్వహించారు. తొలుత పాఠశాల చిన్నారులు లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ అనుకూల బాణాసంచాలను కాల్చి వేడుకలు నిర్వహించారు. పాఠశాల చిన్నారులంతా బాణా సంచాల వెలుగులలో ఉత్సాహంగా గడిపారు. పాఠశాలలో ప్రమిదలను వెలిగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ దీపావళి సంబురాలను పర్యావరణ అనుకూలంగా జరుపుకోవాలని తెలిపారు. బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లల పక్కనే ఉండి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యవరణాన్ని పరిరక్షించే విధంగా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ దీపావళి అందరి ఇళ్లలో వెలుగులు తీసుకొని రావాలని ఆకాంశించారు. సంస్కృతి,సంప్రదాయాలని భావితరాలకి అందించటంలో స్మార్ట్ కిడ్జ్ ఎప్పుడు ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ఏరుగట్ల డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేయండి

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నేతలు.
- ఫిర్యాదుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్.
- బాధితులకు న్యాయం చేస్తానని హామీ.

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 17, తెలంగాణ ముచ్చట్లు;** సత్తుపల్లి నియోజకవర్గం, పెనుబల్లి మండలం, ఏరుగట్ల గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ నాయకులు గళమెత్తారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి, జాయింట్ కలెక్టర్ పీ. శ్రీనివాస రెడ్డికి ఫిర్యాదు చేశారు. బీజేపీ బృందం విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించి, బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్రూమ్స్ కోసం ఎవరైతే తమ స్థలాలను ఇచ్చారో, ఆ 15 మందికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ డబుల్ బెడ్రూమ్స్ కేటాయిస్తామని తెలిపారు. మిగిలిన ఇళ్లు కూడా కేవలం అర్హులైన లబ్ధిదారులకే అందజేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, జిల్లాలో ఎక్కడైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు తేలితే, వాటిని వెంటనే రద్దుచేసి, అర్హులకు కేటాయిస్తామని కలెక్టర్ బీజేపీ బృందానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ఏరుగట్ల గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కూడా జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు కలెక్టర్‌ను ప్రత్యేకంగా కోరారు. ఇదే విషయంపై బీజేపీ నాయకులు జాతీయ స్థాయిలో కూడా ఫిర్యాదు చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచంద్ర రావుకి, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ శ్రీ హుస్సేన్ నాయక్కి ఫిర్యాదు అందించగా, వారు ఇరువురు సానుకూలంగా స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమేష్, నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు విజయరాజ్, మండల అధ్యక్షుడు బుర్ర నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరిణి వీరంరాజు, సుదర్శన్ మిశ్రా, మట్టా ప్రసాద్, పడిగల మధుసూదన్, పర్సా రాంబాబు, ఏరుగట్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాప్రాలో ఘనంగా రేగళ్ల సతీష్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**కాప్రా, అక్టోబర్ 17 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రేగళ్ల సతీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విభిన్న ఘట్టాల్లో జరిగిన కార్యక్రమంలో, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తనను ఆశీర్వదించటానికి హాజరయ్యారు. తరువాత, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కాప్రా సర్కిల్ పరిధిలోని పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ, "గత 16 సంవత్సరాలుగా నా పుట్టినరోజు సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు బట్టలు అందించడం, వారితో భోజనం పంచుకోవడం నా ఆనందానికి మూలం. వారితో గడపడం నాకు ఒక సేవా తృప్తి ఇస్తుంది" అని తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ మేయర్, కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బొంతు రామ్మోహన్ రావు, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సై సతీష్, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, పలు పార్టీ నాయకులు, కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు, యువ సంఘాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ట్యాంకర్ బోల్తా అక్కడికక్కడే విడిచిన ప్రాణం





**తెలంగాణ ముచ్చట్లు జోగులాంబ గద్వాల జిల్లా:** రాజోలి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఒక రైతు పింజర్ షాలు అనే వ్యక్తి సంత పొలము పనులు కు వెళ్లి అక్కడ పొలంలో పని చేసుకొని మధ్యాహ్నం ఇంటికి బయలుదేరిన సమయంలో వచ్చే రోడ్డు సింగిల్ రోడ్డు ఉండటం వల్ల అటు సైడ్ కాలువ ఇటు సైడ్ పొలం ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వెహికల్స్ కి దారి ఇవ్వడం ద్వారా అక్కడ ఉన్న కాలువలో అదుపుతప్పి టాంకర్ మిస్సై కాలువలో పడింది అది నేరుగా అ మనిషి మీద ఇంజన్ మొత్తం మీద పడడంతో అక్కడికక్కడే వ్యక్తి ప్రాణం కోల్పోవడం జరిగింది





# పలువురిని పరామర్శించిన లింగాల కమల్ రాజు

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 17, తెలంగాణ ముచ్చట్లు:** చింతకాని మండలం లో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం కోమట్ల గూడెం గ్రామంలో లక్ష్మారెడ్డి పరామర్శించటం జరిగింది మరియు పొద్దుటూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ తుళ్లూరు వెంకటేశ్వరరావు మనములు పంచ కట్టుడు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు మంకెన రమేష్ బొడ్డు వెంకటరామయ్య గురజాల హనుమంతరావు వంకాయలపాటి వెంకన్న లచ్చయ్య పొనుగోటి రత్నాకర్ రావు స్వామినేని అప్పారావు గడ్డం శ్రీనివాసరావు చాట్ల భగవాన్ పాపిని రంగారావు వేముల నర్సయ్య టిఆర్ఎస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు





# పెద్దపెండ్యాలలో దారుణం...
# భర్తను హతమార్చిన భార్య అరెస్ట్

**వివరాలు వెల్లడించిన ఖాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి**

**ధర్మసాగర్,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో జరిగిన దారుణ ఘటనలో రాజారపు అశోక్ (33) అనే వ్యక్తిని అతని భార్య రాజారపు తాటి యాదలక్ష్మి (28) హతమార్చిన సంఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి, నిందితురాలిని అరెస్టు చేశారు. శుక్రవారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ లో ఖాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పోలీసుల విచారణ ప్రకారం, యాదలక్ష్మి తన భర్త అశోక్‌తో గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని, అతను మద్యానికి బానిసై, తనపై అనుమానంతో తరచూ వేధించేవాడని తెలిపింది. అక్టోబర్ 16, 2025 సాయంత్రం 6:30 గంటల సమయంలో, ఇంట్లో పిల్లలు ఉన్న సమయంలో, యాదలక్ష్మి తన మెడలోని చున్నీతో అశోక్ మెడ చుట్టి గట్టిగా బిగించడంతో అతను ఊపిరాడక చనిపోయాడు. హత్య అనంతరం, యాదలక్ష్మి ఇంటి నుండి పరారై కపిల్ వెంచర్ సమీపంలో దాక్కుని, రాంపూర్‌కు వెళ్లే ప్రయత్నంలో ఉండగా, అక్టోబర్ 17న పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అశోక్, హైదరాబాద్‌లోని శంషాబాద్ సమీపంలోని కొత్తూరులో టీ స్టాల్ మేనేజర్‌గా పనిచేస్తూ, అప్పుడప్పుడూ ఇంటికి వచ్చేవాడు. ఈ దంపతులకు చైతన్య (12), చరణ్య (11), నాని (9), నిశాల్ (7) అనే నలుగురు పిల్లలు ఉన్నారు. వివాహం తర్వాత కొన్నాళ్లు సంతోషంగా గడిచినా, అశోక్ మద్యపానం, అనుమానాల కారణంగా గొడవలు తలెత్తాయని యాదలక్ష్మి తెలిపింది. మృతుడి తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండటం, నిందితురాలి తరపున బంధువులు లేకపోవడంతో, ఈ దంపతుల నలుగురు పిల్లలను ధర్మసాగర్ పోలీసులు హన్మకొండలోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి)కి అప్పగించారు. నిందితురాలు బెయిల్‌పై విడుదలయ్యే వరకు పిల్లలు సిడబ్ల్యుసి సంరక్షణలో ఉంటారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు కేసును లోతుగా విచారిస్తున్నారు. మీడియా సమావేశంలో ధర్మసాగర్ సీఐ శ్రీధర్ రావు, ఎస్సైలు జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు.






# సిజెఐపై దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్

**ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి**

**ధర్మసాగర్,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మండల ఇంచార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ, సిజెఐపై దాడి దేశ రాజ్యాంగం, దళిత సమాజం, న్యాయవ్యవస్థపై దాడిగా పరిగణించాలన్నారు. దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

దళితుల పట్ల కులదురహంకార దాడులు పెరుగుతున్నాయంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు నుండి జిల్లా కోర్టుల వరకు రిజర్వేషన్లను సమర్థించిన గవాయి గారిపై వ్యక్తిగత కక్షతో దాడి జరిగిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బలమైన చట్టాలు తేవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తరువాత ఈ మేరకు వినతిపత్రాన్ని ధర్మసాగర్ డిప్యూటీ తహసీల్దార్ సంతోష్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎండి షేమిశోద్దీన్, మాచర్ల బాబు మాదిగ, సింగారపు పవన్ మాదిగ, చిలుక రాజు మాదిగ, తాటికాయల అశోక్ మాదిగ, తాటికాయల శంకర్ మాదిగ, పుట్ట ప్రశాంత్ మాదిగ, గంగారపు చేరాలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి..
# ఎందుకు కేసు నమోదు చేయడం లేదు?

**కొమ్ము చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు**

**పెద్దమందడి,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** భారత అత్యున్నత న్యాయస్థానంలో చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ మీద దాడికి పాల్పడ్డ వ్యక్తిపై ఇప్పటివరకు కేసు ఎందుకు నమోదు చేయడం లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్ము చెన్నకేశవులు, మాదిగ ప్రశ్నించారు. పెద్దమందడి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఈ దాడిని ఖండిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొమ్ము చెన్నకేశవులు, మాదిగ, కొమ్ము చెన్నయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హాజరై మాట్లాడుతూ.. దేశంలో దళిత ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నప్పటికీ, కులరక్కసి వల్ల అవమానం ఎదుర్కోవాల్సి వస్తుందని, అత్యున్నత న్యాయస్థానానికి అధిపతిగా ఉన్న బి ఆర్ గవాయ్ పై అనాగరికమైన దాడి దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడి అని చెప్పారు. వారు గుర్తుచేశారు, దళితులు ఉన్నత స్థానాల్లో ఉండడాన్ని కొంతమంది కుల ఉన్మాదులు జీర్ణించుకోలేకపోతున్నారని. బి ఆర్ గవాయ్ రాజ్యాంగాన్ని విశ్వసించే వ్యక్తి, అంబేద్కర్ ఆలోచన విధానం కలిగిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ఈ దాడి జరిగి 10 రోజులు అవ్వగా, కేసు నమోదు చేయకపోవడం, దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి జరిగితే కేసు నమోదు చేయకపోవడం దేశంలో దళితుల పరిస్థితిని ఎలా చూపుతుందో స్పష్టమని తెలిపారు. నిరసనకారులు డిమాండ్ చేశారు. చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ద్వారా న్యాయ విచారణ జరగాలి. దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి శిక్షించాలి. ఈ సందర్భంలో, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, ఈనెల 27న హైదరాబాదులో లక్షలాది మంది పాల్గొని దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన నిర్వహించి తేడాను తాటికట్టుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నయ్య మాదిగ, వెంకట్ రాములు మాదిగ, శాంతి కుమార్, మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ బాధితుడికి ఎల్ఓసీ అందజేసిన ఎంపీ కడియం కావ్య



**హనుమకొండ,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** క్యాన్సర్ చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 4 లక్షల రూపాయల ఎల్ఓసీ చెక్కును హనుమకొండ హౌసింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న మహమ్మద్ అదీల్ అహ్మద్‌కు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తామని పేర్కొన్నారు. బాధితుడి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం : వరంగల్ ఎంపీ కడియం కావ్య





**హనుమకొండ,అక్టోబర్17 (తెలంగాణ ముచ్చట్లు):**

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. హనుమకొండ డీసీసీ భవన్‌లో జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు అధ్యక్షత వహించగా, ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని ప్రజాక్షేత్రంలో మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ అగ్రవర్ణాలకు మాత్రమే వత్తాసు పలుకుతోందని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలను ఏకతాటిపైకి తీసుకువచ్చి అందరితో కలిసిపోయే పార్టీ కాంగ్రెస్ అని ఆమె పేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**



**వనపర్తి,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని జనగణన నిర్వహించి, బీసీల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ రంగాల్లో ఎదుగుదలకు ప్రతిష్టాత్మకంగా పథకాలు తీసుకుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన ప్రతిజ్ఞ మేరకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు తెలంగాణ కేబినెట్ ద్వారా ఆమోదం పొందింది.కానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి అడ్డుపడుతోంది, వారి పట్ల చిత్తశుద్ధి లేదు. అందువల్ల, బీసీ సోదర సోదరీమణులారా, 18102025 తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీసీ బంద్ నిర్వహించబడనుంది.డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పిలుపు మేరకు, తెలంగాణలోని బీసీ సోదర, సోదరీమణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని బంద్ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఐక్య పోరాటం

**మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మైస ఉపేందర్ మాదిగ**



**హన్మకొండ,అక్టోబర్17,(తెలంగాణ ముచ్చట్లు):** బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పన విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చే వరకు ఉద్యమం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 18న జరగనున్న బీసీజాక్ రాష్ట్ర బంద్‌కు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి పూర్తి మద్దతు ప్రకటించింది. రాష్ట్రంలోని బీసీ వర్గాల హక్కుల సాధన కోసం అన్ని వర్గాలు ఐక్యంగా పోరాడాలని మైస ఉపేందర్ పిలుపునిచ్చారు. "42% రిజర్వేషన్ల పరిరక్షణ కేవలం బీసీల సమస్య కాదు, ఇది సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటం. రాజ్యాంగ పరిరక్షణ, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రతి వర్గం ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలి," అని ఆయన అన్నారు. చట్టపరమైన, న్యాయపరమైన వ్యూహంతో పాటు సామాజిక ఐక్యత అత్యవసరమని ఆయన నొక్కి చెప్పారు.

ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో సరైన న్యాయపరమైన వ్యూహం లేకపోవడం వల్లే ఈ సమస్యలు తలెత్తాయని ఆయన ఆరోపించారు. ఆర్టికల్ 243A ప్రకారం, జనాభా లెక్కలు, సామాజికఆర్థిక అధ్యయనం ఆధారంగా రిజర్వేషన్లను చట్టబద్ధంగా పెంచవచ్చని ఆయన సూచించారు. "బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నాలు సామాజిక న్యాయానికి విరుద్ధం. ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడం మనందరి బాధ్యత," అని మైస ఉపేందర్ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర బంద్‌లో బీసీ సంఘాలు, సామాజిక కార్యకర్తలు, సామాన్య ప్రజలు ఐక్యంగా పాల్గొని, బీసీ హక్కుల సాధన కోసం కృషి చేయాలని సమితి కోరింది.

## పీచర గ్రామంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

**వేలేరు,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలం పీచర గ్రామంలో అక్టోబర్ 18 నుండి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు తెలంగాణ వ్యాప్తంగా జట్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.మొదటి బహుమతి రూ.30,116ను మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రెండవ బహుమతి రూ.20,116ను దేవరాజుల జంపయ్య,మూడవ బహుమతి రూ.10,116ను కొయ్యడ మహేందర్ ప్రధానం చేయనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేలేరు ఎస్ఐ అజ్మీరా సురేష్ హాజరుకానున్నారు.

## దాడిచేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, తూరిగంటి అంజయ్య మాదిగ**





**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 17, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు తోళ్ల రాకేష్ మాదిగ పై హత్య చేసేందుకు మూకుమ్మడిగా దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తూరిగంటి అంజయ్య మాదిగ లతో కలిసి విజయ్ మాదిగ మాట్లాడుతూ... అక్టోబర్ 12న ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా వీడియోస్ కాలనీలో ర్యాలీలో ఉన్న తోళ్ళ రాకేష్ పై డోర్నకల్ కు చెందిన తాళ్లూరి గంగాధర్, చేకూరి శేఖర్, సున్నా రమణ, అభి మరి కొంతమంది కారులో వచ్చి ఒకేసారి మూకుమ్మడిగా హత్య చేసేందుకు దాడి చేశారని ఆరోపించారు. దాడిచేసే సమయంలో పోలీస్ వారు కూడా వచ్చారన్నారు. అందరినీ స్టేషన్ కు తీసుకువెళ్లారని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో దాడి చేసినవారిని, దాడికి గురైన రాకేష్ ని అందరినీ ఒకే సెల్ లో వేయడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ సెల్ లో ఉన్నప్పుడు చంపుతామని బెదిరించారని తోళ్ల రాకేష్ ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడై ఉన్న రాకేష్ పై దాడి జరిగి 4 రోజులు అవుతున్నా జిల్లాలో కష్టపడి గెలిపించుకున్న ముగ్గురు మంత్రులలో ఎవరూ స్పందించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు ఎవరూ పరామర్శించకపోవడం, కనీసం ఫోన్ లో కూడా సంప్రదించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. తోళ్ల రాకేష్ కేవలం మాదిగ కులానికి చెందిన వ్యక్తి కాబట్టే అతనిని కాంగ్రెస్ మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పట్టించుకోలేదని విమర్శించారు. తోళ్ళ రాకేష్ పై గతంలో ఎటువంటి గొడవలు కానీ కేసులు కానీ లేవని స్పష్టం చేశారు. కేవలం కాంగ్రెస్ పార్టీలో తిరగడం వల్లనే దాడి జరిగిందని అన్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కార్యకర్తలను కాపాడుకునే విధంగా వెంటనే స్పందించి దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దాడిచేసిన వారు ఖమ్మం నగరంలో దర్జాగా తిరుగుతున్న పట్టించుకోవడంలేదని, వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల రాకేష్ దాడి విషయాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ దృష్టికి తీసుకువెళ్లి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గాజుల నరసింహారావు, నగర అధ్యక్షులు తూరిగంటి రాము, నాయకులు బాకీ శ్రీను, చాగంటి నరసింహారావు, సూరంపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాజోలి మండల ప్రజలు




**తెలంగాణ ముచ్చట్లు జోగులాంబ గద్వాల జిల్లా:** రాజోలి గ్రామ మండలాని ఒక ఆధార్ సెంటర్ లేక గ్రామ ప్రజలు పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ అవసరం కానీ అది ఫింగర్ ప్రింట్ ఫోటో వెయ్యాలి అంటే వేరే మండలాలకు వెళ్లి దిగవలసిన పరిస్థితి ఇలా చదువుకునే చిన్నపిల్లలు ఆడవాళ్లుఏదైనా సరే ఆధార్ కార్డులో పేర్లు స్పెల్లింగులు స్టిక్ ఉన్న కుటుంబ సమేతంగా ఏ కార్డులో ఏ తప్పులు ఉన్నా వేరే వడ్డేపల్లి మండలం లో శాంతినగర్ లేదా మానపాడు లేదా కర్నూలు లేదా గూడూరు ఇలా పోయి చాలా ఇబ్బందులు పడుతున్నారు అందులో మన మేజర్ గ్రామపంచాయతీ అయినా రాజోలి మండల జనాభా 36000 ల పైగా ఉంది కానీ అందరూ ఇబ్బందులు సమస్యలు పడుతున్నారు కాబట్టి మన మండలానికి ఆధార్ సెంటర్ తప్పనిసరి గా కావాలంటూ గ్రామ ప్రజలు రైతు సోదరులు మరియు ప్రతి ఒక్కరూ యువత అందరూ కలిసి ఆవేదన వ్యక్తం చేశారు

## పీచర గ్రామంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

**వేలేరు,అక్టోబర్17(తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలం పీచర గ్రామంలో అక్టోబర్ 18 నుండి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు తెలంగాణ వ్యాప్తంగా జట్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. మొదటి బహుమతి రూ.30,116ను మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రెండవ బహుమతి రూ.20,116ను దేవరాజుల జంపయ్య ,మూడవ బహుమతి రూ.10,116ను కొయ్యడ మహేందర్ ప్రధానం చేయనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేలేరు ఎస్ఐ అజ్మీరా సురేష్ హాజరుకానున్నారు.

## జంట హత్య కేసులో నిందుతుడికి జీవితఖైదు, 25 వేలు జరిమానా

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 17, తెలంగాణ ముచ్చట్లు:** తల్లి కొడుకుల గొంతు కోసి అమానుషంగా హత్య చేసిన ఘటనలో నిందితుడికి జీవితఖైదు, 25 వేల రూపాయలు జరిమానా విదిస్తూ.. సత్తుపల్లి ఆరోవ అదనపు జిల్లా న్యాయమూర్తి మారగని శ్రీనివాసరావు తీర్పు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సత్తుపల్లి పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. కేసు వివరాలు: సత్తుపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఆటో నడుపుతూ...అక్రమ సంపాదనకు అలవాటు పడిన దర్శనపు సునీల్ అలియాస్ మహేష్ (23సం)2023 జులై 31వ తేదీన సత్తుపల్లి మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన రాయల తులశమ్మ పెన్షన్ డబ్బులు కోసం సత్తుపల్లి బ్యాంక్ కు వెళ్ళి తిరిగి నారాయణపురం ఇంటికి వెళ్లేందుకు ఆటో ఆపి రూ.100 కి నారాయణపురం వెళ్లేందుకు కిరాయి మాట్లాడుకుంది. పాత సెంటర్ లోని లక్ష్మీనారాయణ జనరల్ స్టోర్ వద్ద ఆటో ఆపి కిరాణా సరుకులు, బియ్యం మూట తీసుకుని ఆటోలో బయలుదేరింది. కిరాణా షాప్ లో డబ్బులు ఇచ్చేందుకు తులశమ్మ పర్సులో నుంచి డబ్బులు తీస్తుండగా రూ.500 నోట్ల కట్టను డ్రైవర్ సునీల్ గమనించాడు. ఆ నగదు రాత్రికి దొంగతనం చేయాలని పన్నాగం పన్ని, తులిశమ్మను ఆటోలో గ్రామంలోకి తీసుకువెళ్తే దొంగతనం చేశాక తనను గుర్తుపట్టే అవకాశం ఉందని భావించి, కాకర్లపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆటో ఆపి తనకు కిరాయి గిట్టుబాటు కాదని, వేరే ఆటో చూసుకొని వెళ్ళమని నమ్మ బలికాడు. ఆమె అదే విధంగా మరో ఆటోలో ఇంటికి చేరింది. సునీల్ ప్లాన్ మేరకు అర్ధరాత్రి దొంగతనానికి బయలుదేరాడు. ఎవరైనా అడ్డువస్తే చంపేయాలని నిర్ణయించుకుని గడ్డి కోసే కొడవలి వెంట తీసుకువెళ్ళాడు. తులిశమ్మ ఇంటి తలుపులు గడివేయకుండా మూసి ఉండడంతో తేలిగ్గా ఇంటిలోకి ప్రవేశించాడు. ముందు గదిలో మంచం పై తులసమ్మ నిద్రిస్తుండగా, వెనక గదిలో మతిస్థిమితం లేని ఆమె కొడుకు రాయల సత్యనారాయణ మరో మంచంపై నిద్రిస్తున్నరిని గమనించి గొంతు కోసి అమానుషంగా హత్య చేశాడు. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్కె అబుల్ భాష,అప్పటి విచారణ అధికారులు ఇన్స్పెక్టర్ జె.మోహన్ బాబు, టి.శ్రీహరి, సిడిఓ వి నరేష్, కోర్టులిజన్ ఎస్సై కె.శ్రీకాంత్, డి.నాగేశ్వర్ రావు హెచ్‌సి కె శ్రీనివాస్ హెచ్‌సి వీరిని సీపీ సునీల్ దత్ అభినందించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# భారత మహిళా జర్నలిస్టులను చూస్తే సంతోషంగా ఉంది

- మహిళా జర్నలిస్టులు తమ సమాన హక్కుల కోసం ధైర్యంగా పోరాడారని కితాబు
- ఆఫ్ఘన్ మహిళలపై నిషేధం విధించడాన్ని అమెరికా వ్యతిరేకిస్తోందని స్పష్టీకరణ
- అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు సిడ్నీ కామ్లేజర్ డోవ్



మహిళల సమాన హక్కుల కోసం ఎదురొడ్డి నిలిచిన భారత మహిళా జర్నలిస్టులను చూస్తే తనకు ఎంతో సంతోషంగా ఉందని అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు సిడ్నీ కామ్లేజర్ డోవ్ తన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఇటీవల భారత్‌కు వచ్చిన ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తాఖీ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్దేశపూర్వకంగా మహిళలు పాల్గొనకుండా నిషేధం విధించారని విమర్శలు వచ్చాయి. దీంతో ఆ తర్వాత ఆయనే స్వయంగా తన ప్రెస్‌మీట్‌కు రావాల్సిందిగా మహిళా జర్నలిస్టులను ఆహ్వానించారు. దీనిపై సిడ్నీ కామ్లేజర్ స్పందించారు. భారత్‌కు చెందిన మహిళా జర్నలిస్టులు తమ సమాన హక్కుల కోసం ధైర్యంగా పోరాడారని ఆమె అన్నారు. నిజాన్ని నిర్భయంగా చాటి చెప్పేందుకు వారు తాలిబన్ నేత ముందు గర్వంగా నిలబడటం చూస్తే సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తాలిబన్లు నిర్వహించే కార్యక్రమాలలో ఆఫ్ఘన్ మహిళలపై నిషేధం విధించడాన్ని అమెరికా ఎప్పుడూ వ్యతిరేకిస్తోందని గుర్తు చేశారు. ఆఫ్ఘాన్ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తాఖీ భారత పర్యటన సందర్భంగా ఢిల్లీలోని ఎంబసీలో మీడియా సమావేశం నిర్వహించగా, ఒక్క మహిళా జర్నలిస్టు కనిపించలేదు. దీంతో మహిళ జర్నలిస్టులు పాల్గొనకుండా అడ్డుకున్నారని వార్తలు వచ్చాయి. ఈ విషయమై కొందరు మహిళా జర్నలిస్టులు సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేశారు. ఈ ఘటనను ఎడిటర్ గిల్డ్ ఆఫ్ ఇండియా, మహిళా జర్నలిస్టులకు సంబంధించిన ఐడబ్ల్యూపీసీ కూడా ఖండిరచాయి. అయితే తాము ఉద్దేశపూర్వకంగా మహిళలను ప్రెస్ మీట్ నుంచి మినహాయించలేదని, మహిళలపై తమకు ఎలాంటి వివక్ష లేదని తాలిబన్ ప్రకటించింది.

## ఉపరాష్ట్రపతి ఇంటికి బాంబు బెదిరింపు.. ఆసక్తికర విషయం: ఏడాది క్రితం ఖాళీ చేసిన ఇల్లు!




చెన్నైలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మైలాపూర్‌లోని పాత నివాసానికి బాంబు బెదిరింపు ఈమెయిల్ రావడంతో శుక్రవారం నగరంలో తీవ్ర కలకలం ఉద్భవించింది. తామిళనాడు డీజీపీ కార్యాలయానికి గురువారం సాయంత్రం (అక్టోబర్ 16) వచ్చిన ఈ హెచ్చరిక ఈమెయిల్‌లో, మైలాపూర్‌లోని ఉపరాష్ట్రపతి ఇంట్లో బాంబు పెట్టినట్లు పేర్కొనబడిరది. వెంటనే పోలీసులు అప్రమత్తమై, బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్ టీమ్‌తో కలిసి మైలాపూర్ మరియు ప్రస్తుత నివాసం పోయెస్ గార్డెన్‌లో ఉన్న అపార్ట్‌మెంట్‌లో తీవ్రమైన తనిఖీలు చేశారు. అయితే, ఏదీ లేదని తేలడంతో ఈ బెదిరింపు 'ఉత్తి' (హోక్స్) అని పోలీసులు నిర్ధారించారు.

పాత ఇల్లును ఏడాది క్రితం వదిలేశారు!

విచారణలో బయటపడిన కీలక విషయం ఏమిటంటే, సీపీ రాధాకృష్ణన్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఉపరాష్ట్రపతి పదవి చేపట్టారు. మైలాపూర్‌లోని ఆ ఇంటిని దాదాపు ఒక సంవత్సరం క్రితం ఖాళీ చేసి, పోయెస్ గార్డెన్‌లోని ఒక అద్దె అపార్ట్‌మెంట్‌కు మారినట్లు పోలీసు వర్గాలు ధృవీకరించాయి. వీఐపీ భద్రతా నిబంధనల ప్రకారం, పోలీసులు ప్రస్తుత నివాసానికి చేరుకున్నారు కానీ, అపార్ట్‌మెంట్ తాళం వేసి ఉండటంతో లోపల తనిఖీ చేయలేకపోయారు. పరిసరాల్లో ఏమీ సందేహాస్పదమైనది కనుక్కోలేదు. ఈ ఘటన బెదిరించాలనుకున్నవారు పాత అడ్రస్‌ను తప్పుగా ఉపయోగించడం వల్ల ఆకతాయి పట్టారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈమెయిల్‌ను పంపినవారిని గుర్తించేందుకు చెన్నై సైబర్ క్రైమ్ యూనిట్ దర్యాప్తు ప్రారంభించింది. ఈ ఈమెయిల్ ఎస్టేట్ పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఘటన చెన్నైలోని ప్రముఖులు, సంస్థలపై ఇటీవలి నకిలీ బెదిరింపుల తీవ్రతను తెలియజేస్తోంది. ఈ ఏడాది జులై నుంచి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో 150కి పైగా పాఠశాలలు, ఆసుపత్రులు, మీడియా సంస్థలు, ఐటీ కంపెనీలకు ఇలాంటి ఈమెయిల్ బెదిరింపులు వచ్చాయి. ఎక్కువగా విదేశీ సర్వర్ల నుంచి పంపబడినవిగా గుర్తించబడ్డాయి. ఈ హోక్స్ వెనుక ఉన్న వారిని పట్టుకోవడానికి కేంద్ర, రాష్ట్ర సైబర్ సెల్‌లు ఏకకాలంలో దర్యాప్తు చేస్తున్నాయి. గత వారం చెన్నైలోనే ఆక్టర్‌పాలిటీషియన్ విజయ్ ఇంటికి కూడా ఇలాంటి బెదిరింపు వచ్చింది.

# నితీశ్ నాయకత్వంలోనే ఎన్నికలు.. కానీ సీఎం అభ్యర్థిపై అమిత్ షా సస్పెన్స్!



బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ఎన్డీయే కూటమిలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. జనతా దళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ నాయకత్వంలోనే ఎన్డీయే ఎన్నికల బరిలో దిగుతుందని స్పష్టం చేసిన ఆయన, ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నికల తర్వాతే నిర్ణయిస్తామని పేర్కొని రాజకీయ చర్చలకు తెరలేపారు.

ఎన్డీయేలో విభేదాలు లేవు: అమిత్ షా

బీహార్‌లో ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకాలపై విభేదాలు, పార్టీల మధ్య అసమ్మతి ఉందన్న మీడియా కథనాలను అమిత్ షా తోసిపుచ్చారు. "ఎన్డీయేలో ఎలాంటి విభేదాలూ లేవు. బీజేపీ, జేడీయూ, ఇతర మిత్రపక్షాలు ఐక్యంగా ఉన్నాయి. మీడియా కథనాలు నిరాధారం" అని ఆయన స్పష్టం చేశారు. నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్నికలకు సన్నద్ధమవుతున్నామని, అయితే సీఎం అభ్యర్థి గురించి ఫలితాల తర్వాత కూటమి నాయకులు కలిసి నిర్ణయిస్తారని వెల్లడిరచారు. అమిత్ షా మాట్లాడుతూ, "సీఎం అభ్యర్థి నితీశ్ కుమారేనా? అనేది నేను నిర్ణయించేది కాదు. ప్రస్తుతం ఆయన నాయకత్వంలోనే ఎన్నికలకు వెళుతున్నాం. ఫలితాల తర్వాత బీజేపీ, జేడీయూ, మిత్రపక్షాలు కలిసి సీఎం అభ్యర్థిని ఎన్నుకుంటాయి" అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు బీహార్ రాజకీయాల్లో సస్పెన్స్‌ను మరింత పెంచాయి.

2020 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ (74 సీట్లు) జేడీయూ (43 సీట్లు) కన్నా ఎక్కువ స్థానాలు గెలుచుకుంది. అయినప్పటికీ, నితీశ్ కుమార్‌ను సీఎంగా కొనసాగించాలని బీజేపీ నిర్ణయించింది. ఈ విషయాన్ని గుర్తుచేసిన అమిత్ షా, "2020లో నితీశ్ కుమార్ స్వయంగా ప్రధాని మోదీని కలిసి, బీజేపీ నుంచి సీఎం అభ్యర్థి ఉండాలని సూచించారు. కానీ, మేము మిత్రపక్ష ధర్మాన్ని, సీనియారిటీని గౌరవిస్తూ నితీశ్‌నే సీఎంగా ఎన్నుకున్నాం" అని వివరించారు. ఈసారి కూడా కూటమి ఐక్యంగా పోటీ చేస్తుందని, గత రికార్డులను బద్దలు కొడుతూ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో జరగనున్నాయి: తొలి దశ: నవంబర్ 6, 2025
రెండో దశ: నవంబర్ 11, 2025
ఓట్ల లెక్కింపు, ఫలితాలు: నవంబర్ 14, 2025 ఎన్డీయే కూటమి ఈ ఎన్నికల్లో 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో బలమైన ప్రదర్శన చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సీట్ల పంపకాలపై జేడీయూ, బీజేపీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, లోక్ జనశక్తి పార్టీ మధ్య చర్చలు జరుగుతున్నాయి. జేడీయూ 115 సీట్లు, బీజేపీ 110 సీట్లు, ఇతర మిత్రపక్షాలు మిగిలిన సీట్లలో పోటీ చేసే అవకాశం ఉందని పోస్టలలో చర్చ జరుగుతోంది. అమిత్ షా వ్యాఖ్యలు బీహార్ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. నితీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్నికలు జరిగినప్పటికీ, సీఎం అభ్యర్థిపై తుది నిర్ణయం ఫలితాల తర్వాతేనని షా స్పష్టం చేయడం జేడీయూ, బీజేపీ కార్యకర్తల్లో ఊహాగానాలకు తావిచ్చింది. కొందరు బీజేపీ నుంచి సీఎం అభ్యర్థిని ప్రకటించవచ్చని భావిస్తున్నారు, ముఖ్యంగా గత ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ సీట్లు గెలిచిన నేపథ్యంలో. ఈ విషయంపై చర్చలు జోరందుకున్నాయి. బీహార్‌కు చెందిన రాజకీయ విశ్లేషకులు, "అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ ఎన్నికల్లో బలంగా నిలిస్తే సీఎం పదవిని తమ ఖాతాలో వేసుకోవచ్చనే సంకేతం" అని పేర్కొన్నారు. మరోవైపు, జేడీయూ సీనియర్ నాయకులు, "నితీశ్ కుమార్ నాయకత్వంలోనే కూటమి పోటీ చేస్తోంది, సీఎం ఆయనే అవుతారు" అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## రష్యా సైన్యంలో చిక్కుకున్న హైదరాబాద్ యువకుడు.. కాపాడేందుకు కదిలిన కేంద్రం

ఉద్యోగం పేరుతో రష్యా వెళ్లిన హైదరాబాద్ ఖైరతాబాద్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అహ్మద్ తీవ్ర మోసానికి గురయ్యాడు. నిర్మాణ రంగంలో పని ఇస్తామని ముంబైకి చెందిన ఏజెంట్ నమ్మబలికి ఏప్రిల్ 25న రష్యాకు పంపించగా, అక్కడికి చేరుకున్న తర్వాత బలవంతంగా రష్యా సైన్యంలో చేర్చారు. ఆయుధ శిక్షణ ఇచ్చి నేరుగా ఉక్రెయిన్ సరిహద్దు ప్రాంతానికి తరలించారు. జీవిత మృతి మధ్య పోరాడుతున్న అహ్మద్, ఒక వీడియో ద్వారా తన దుస్థితిని కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. "25 మందిని తీసుకొచ్చారు ఇప్పటికి 17 మంది చనిపోయారు. నేను గాయాలతో ఉన్నాను. యుద్ధానికి వెళ్ళలేను అన్నాం కానీ తుపాకులతో బెదిరిస్తున్నారు" అంటూ అతని బాధాకర వాక్యాలు హృదయాన్ని కదిలించాయి. వీడియో అందుకున్న కుటుంబం వెంటనే హైదరాబాదు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని సంప్రదించగా, ఆయన ఈ విషయాన్ని విదేశాంగ శాఖకు తెలియజేశారు. దీనిపై మాస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించి, అహ్మద్ వివరాలను రష్యా అధికారులకు అందజేసి, అతని విడుదల కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. గతేడాది కూడా హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ అస్ఫాన్ అనే యువకుడు ఇలాంటి మోసంతో రష్యా సైన్యంలో చేరి మరణించిన విషయం మరువక ముందే, అహ్మద్ కేసు వెలుగులోకి రావడంతో విదేశాల్లో ఉద్యోగం పేరుతో అమాయకులను యుద్ధరంగాలకు విక్రయిస్తున్న ఏజెంట్లపై ఆగ్రహం వ్యాపిస్తోంది. ప్రస్తుతం భారత ప్రభుత్వం రష్యా అధికారులతో సమాలోచనలు కొనసాగిస్తోంది. కుటుంబ సభ్యులు అతని రాక కోసం ఆర్తిగా ఎదురుచూస్తున్నారు.



To
Dr Subrahmanyam Jaishankar,
Hon'ble Minister for External Affairs,
Govt of India.
Respected Sir,

Sub: Rescue and repatriation of my husband Mohammed Ahmed stuck up in Russia-Req-Reg

With subject cited above it is to state that my husband Mohammed Ahmed resident of H No: 6-3-1242/2 M S Maqta, Opposite Raj Bhawan, Hyderabad, Telangana holder of Indian Passport No: X9564204 who was in search of a job was offered a job to work in Russia in a construction company by Trust Consultancy whos owener is Adil (9313351959 & 8871259292) situated in Mumbai, Maharashtra.

As per their agreement, my husband left India on 25th April 2025 and reached Russia. There was no work for nearly one month later my husband along with 30 others were shifted to a remote area and given weapons training forcibly, out of 30 persons six are Indian. After training 26 persons were taken to border area to fight Ukraine army. While being taken to border area my husband jumped from the Army vehicle and refused to fight due to which he suffered fracture in his right leg. My husband told me that nearly 17 persons have died from his group fighting Ukraine army and he is being tretended to either fight Ukraine army or they will kill him.

My Husband is the only bread earner of our family consisting of aged mother suffering from paralysis, myself and two minor children's (Zoya Begum-10 years and Mohammed Taimur-4 years). It is requested to kindly ask the Embassy of India in Moscow, Russia to contact my husband on M: +7 916 602 56 70 or Indian Whats App No: 9032482034 and rescue him and send him back as soon as possible. Necessary action taken in this regard may be informed.

Thanking You
Yours Sincerely
Afsha Begum
M: 9392791578 & 8686719059



# ప్రపంచం ఆశ్చర్యపోయేలా భారత్ ఆర్థిక వృద్ధి

### అంతర్జాతీయ నాణ్యకర ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రశంసలు, సలహాలు





అంతర్జాతీయ అంధకార ఆర్థిక పరిస్థితుల మధ్య భారత్ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ వృద్ధికి బలమైన స్థానంగా నిలుస్తోందని మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా తాజాగా ప్రశంసించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ మొదటి స్థానంలో ఉందని, దీని వల్ల ప్రపంచ అంతర్జాతీయ నాణ్యకర ఫండ్‌కు గణనీయమైన సహకారం అందుతోందని ఆమె స్పష్టం చేశారు. ఈ వృద్ధి ప్రపంచానికి శుభవార్త అని, చైనా వంటి ఆర్థిక వ్యవస్థలు నెమ్మదిస్తున్న సమయంలో భారత్ కీలక ఇంజన్‌గా మారిందని జార్జివా పేర్కొన్నారు. అంతర్జాతీయ నాణ్యకర ఫండ్ తాజా అంచనాల ప్రకారం, 2025లో భారత 6.6 శాతం, 2026లో 6.4 శాతం పెరిగే అవకాశం ఉందని, ఇది జులై అంచనాల కంటే మెరుగ్గపడినదని తెలిపారు. భారత్ ధైర్యవంతమైన సంస్కరణలు డిజిటల్ (ఆధార్), మార్పులు, డిజిటల్ పేమెంట్ల విస్తరణ వంటివి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాయని, ఇవి డౌటర్లను తప్పుచేశాయని ఆమె కొనియాడారు. ఈ మార్పులు ప్రపంచ వృద్ధిని బలోపేతం చేస్తున్నాయని, ముఖ్యంగా మొదటి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి సానుకూలతను చూపిస్తోందని అంతర్జాతీయ నాణ్యకర ఫండ్ నివేదికలు సూచిస్తున్నాయి.

అయితే, ఈ ఊపును కొనసాగించడానికి భారత్ మరిన్ని లోతైన సంస్కరణలు అమలు చేయాలని జార్జివా సూచించారు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం మొదటి ప్రాధాన్యత అని, ఇది పెట్టుబడులు, సాంకేతికత, ఉపాధి అవకాశాలను పెంచుతుందని చెప్పారు. వాణిజ్య అడ్డంకులు సుంకాలు, పరిమితులు తొలగించడం ద్వారా ప్రపంచంతో మరింత ఇంటిగ్రేషన్ సాధించాలని, ఇది వాణిజ్య సామర్థ్యాన్ని విస్తరిస్తుందని సలహా ఇచ్చారు. ప్రపంచ వాణిజ్యంలో మార్పులు అమెరికా టారిఫ్ పెంపులు వంటివి ఉన్నప్పటికీ, భారత్ దృఢమైన పాలసీలతో ముందుకు సాగుతోందని, కానీ మరింత ట్రేడ్ ఇంటిగ్రేషన్ అవసరమని ఆమె హెచ్చరించారు. గవర్నర్ సంజయ్ మల్హోత్రా కూడా 202526లో 6.8 శాతం వృద్ధి అంచనా వెల్లడి చేశారు, అంతర్జాతీయ నాణ్యకర ఫండ్ సరళీకరణ వంటి సంస్కరణలు బాహ్య సవాళ్లను ఎదుర్కొంటాయని చెప్పారు. ఈ ప్రశంసలు ప్రపంచ ఆర్థిక నాయకుల సమావేశంలో వచ్చాయి, భారత్ ప్రపంచానికి మద్దతుగా నిలుస్తోందని జార్జివా మాటలు హైప్ కలిగిస్తున్నాయి.

## సూపర్ ఫాస్ట్ డెలివరీ

### భారత తపాలా శాఖ 24 గంటల్లో దేశవ్యాప్త పార్శిల్ సేవలు

భారత తపాలా శాఖ తన సేవలను విప్లవాత్మకంగా మార్చే దిశగా సరికొత్త విధానాన్ని ప్రకటించింది. దేశంలోని ఏ ప్రాంతానికైనా కేవలం 24 గంటల్లో పార్శిళ్లను చేరవేసే సూపర్ ఫాస్ట్ డెలివరీ సేవను ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త సేవను 2026 జనవరి నుంచి దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. ఈ సేవలు ప్రైవేట్ కొరియర్ సంస్థలైన డీటీడీసీ, డెల్హివరీ వంటి వాటికి సమానంగా ఉంటాయని హామీ ఇచ్చారు. అన్ని ప్రధాన నగరాలు, రాష్ట్ర రాజధానుల్లో 24 గంటల స్పీడ్ పోస్ట్, 48 గంటల స్పీడ్ పోస్ట్ సేవలను ప్రారంభించనున్నామని సింధియా స్పష్టం చేశారు. ఈ కొత్త విధానంలో భాగంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఈకామర్స్ సంస్థలతో భాగస్వామ్యం చేస్తూ, వాటి లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి డెలివరీ వేగాన్ని మరింత పెంచనున్నట్లు వెల్లడిరచారు. ఈ సేవలు భారత తపాలా శాఖను డిజిటల్ యుగంలో అగ్రగామిగా నిలపడంతోపాటు, ప్రజలకు వేగవంతమైన, నమ్మకమైన సేవలను అందిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రకటనపై సానుకూల స్పందనలు వస్తున్నాయి, మీంట్ వంటి వార్తా సంస్థలు ఈ చొరవను ప్రశంసిస్తూ పోస్టులు చేశాయి.

# ఫెస్టివల్ ఎఫెక్ట్... ఐఆర్‌సీటీసీ సేవల్లో అంతరాయం

ధంతేరస్, దీపావళి, ఛఠ్‌పూజ వంటి వరుస పండుగల సమయానికి రైలు ప్రయాణీకులు స్వదేశాల వైపు బయల్దేరే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిరది. శుక్రవారం ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో సర్వర్ డౌన్ కావడం వల్ల లక్షలాది మంది ప్రయాణికులు టికెట్స్ బుక్ చేసుకోలేక నిరాశకు గురయ్యారు. ప్రయాణికులు సోషల్ మీడియాలో ఈ సమస్యను తెలియజేస్తూ, వెబ్‌సైట్ మరియు యాప్‌లో ఎర్రర్ వచ్చినట్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఐఆర్‌సీటీసీ సేవల్లో అంతరాయం ఈముందు కూడా తరచూ జరుగుతుండటంతో, పండుగకాలంలో ఈ సమస్య మరింత ప్రయాణికుల అసహకాన్ని పెంచుతోంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in